తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శుక్రవారం
19 సెప్టెంబర్ 2025
Follow :

# అవినీతి ఏసీపీ ఔట్

## 'జనంసాక్షి' దెబ్బకు తప్పని బదిలీ వేటు

- వరుస కథనాలతో స్పందించిన బల్దియా బాస్
- బేగంపేటకు ఇంజ శ్రీనివాస్.. • జూబ్లీహిల్స్ సర్కిల్ 18 ఏసీపీగా రమేష్











**ఖైరతాబాద్, సెప్టెంబర్ 18 (జనంసాక్షి) :**

అడ్డగోలు దోపిడీకి పాల్పడిన అధికారిపై ఎట్టకేలకు బదిలీ వేటుపడింది. మొట్టమొదటిసారిగా వచ్చిన ఏడాది కాలంలోనే పెద్దఎత్తున ఆరోపణలు ఎదుర్కొని ఉన్నతాధికారులతో మొట్టికాయలు పడ్డ సదరు అధికారి అవినీతి పర్వానికి ఉన్నతాధికారులు అడ్డుకట్ట వేశారు. కొన్ని నెలల్లోనే కోట్లకు పడగలెత్తి అక్రమార్కులకు అండదండలుగా నిలిచిన ఖైరతాబాద్ జోన్ జూబ్లీహిల్స్ సర్కిల్ 18 ఏసీపీ ఇంజ శ్రీనివాస్ దందాలను వెలుగులోకి తెచ్చిన 'జనంసాక్షి' కథనాలతో బల్దియా బాస్ స్పందించారు. సర్కారు ఖజానాకు భారీఎత్తున గండికొడుతున్న పరిస్థితిని సీరియస్‌గా భావించిన ఉన్నతాధికారులు ఎట్టకేలకు చర్యలకు ఉపక్రమించారు. ప్రైవేటు సైన్యంతో వసూళ్ల పర్వానికి ఎగబడ్డ అధికారుల్లో గతంలో ఒకరిని బదిలీ చేయగా.. తాజాగా జూబ్లీహిల్స్ సర్కిల్ 18 ఏసీపీ ఇంజ శ్రీనివాస్‌ను బేగంపేటకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీచేశారు. మహానగరంలోనే 30 సర్కిళ్లు ఉండగా.. కేవలం ఖైరతాబాద్ జోన్ జూబ్లీహిల్స్ సర్కిల్ -18పైనే భారీస్థాయిలో అవినీతి ఆరోపణలొచ్చాయి. వీటన్నింటినీ ఒక్కొక్కటిగా వరుస కథనాలతో సంచలన విషయాలను వెలుగులోకి తీసుకొచ్చింది 'జనంసాక్షి'..! ఏసీపీ ఇంజ శ్రీనివాస్ సెటిల్మెంట్ బాగోతాలను బట్టబయలు చేసింది. సీఎం నివాసానికి సమీపంలోనే అక్రమ కట్టడాలకు సలహాదారుగా మారి కోట్ల రూపాయలు కొల్లగొట్టిన వైనాన్ని నిర్భయంగా ప్రచురించింది. ఈ నేపథ్యంలో స్పందించిన బల్దియా కమిషనర్ ఆర్‌వి కర్ణన్ ఇద్దరు ఏసీపీలను బదిలీ చేస్తూ గురువారం ఉత్తర్వులను జారీచేయడం గమనార్హం. ఇదే జోనల్ పరిధి గోషామహల్ (సర్కిల్ -14)లో ఏసీపీగా పనిచేస్తున్న రమేష్‌ను సర్కిల్ -18 ఏసీపీగా బదిలీ చేశారు. వీటితో పాటు సర్కిల్-14ఇంచార్జ్‌గా అదనపు బాధ్యతలనూ అప్పగించారు.















## శంషాబాద్‌లో హైడ్రా కూల్చివేతలు

**రాజేంద్రనగర్, సెప్టెంబర్18(జనం సాక్షి)**

శంషాబాద్‌లో అక్రమ నిర్మాణాలపై హైడ్రా అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. గురువారం ఉదయమే మల్లన్నగడ్డ ఆలయం సమీపంలోని బురుగుకుంట చెరువు ఎఫ్టిఎల్ పరిధిలో అక్రమంగా నిర్మించిన కోల్డ్ స్టోరేజ్ గోడౌన్‌ను భారీ పోలీసుల నడుమ అధికారులు కూల్చివేశారు. చెరువుల పరిరక్షణలో భాగంగా ఎఫ్టిఎల్ ప్రాంతంలో ఎటువంటి నిర్మాణాలు అనుమతించబోమని అధికారులు స్పష్టం చేశారు.అక్రమ నిర్మాణాలపై ఈ డ్రైవ్ కొనసాగుతుందని హైడ్రా అధికారులు హెచ్చరించారు.

## స్వస్త్ నారీ - స్వశక్తి పరివార్ నీ పకడ్బందీగా అమలు చేయాలి

**మాజీ మంత్రి,మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి.**

**ఘట్కేసర్, సెప్టెంబర్, 18 (జనం సాక్షి):**

మహిళలు పిల్లలకు మెరుగైన ఆరోగ్య సేవలో కోసం స్వస్త్ నారీ - స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. స్వస్త్ నారి - స్వసెక్త్ పరివార్ అభియాన్ పోచారం మున్సిపాలిటీ పరిధిలోని నారపల్లి పీహెచ్ సీ సెంటర్లో ఈ కార్యక్రమం లో స్థానిక మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శోభన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆరోగ్య పరిరక్షణను మెరుగుపరచడం కోసం మెరుగైన వైద్య సేవల ద్వారా కుటుంబాలను దేశాన్ని బలోపేతం చేయటం అనే దృఢమైన లక్ష్యంతో స్వస్థనారి - స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని, ఈ కార్యక్రమాన్ని ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అక్టోబర్ 2 వరకు దేశవ్యాప్తంగా నిర్వహించనున్నారని తెలిపారు. గిరిజన ప్రాంతాలలో సికిల్ సెల్ ఎనీమియా పరీక్షలు నిర్వహించి పరీక్షల ఫలితాల ఆధారంగా హెల్త్ కార్డులు జారీ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శోభన వైద్య సిబ్బందితోపాటు మాజీ మేయర్ జక్కా వెంకటరెడ్డి, పోచారం



మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ రెడ్డి నాయక్, మాజీ కౌన్సిలర్లు సూర్య రవీందర్ గౌడ్, సింగిరెడ్డి సాయిరెడ్డి, మెట్టు బాల్ రెడ్డి, మాజీ కో- సభ్యులు అక్రమ్ ఆలీ ,టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నాగోలపల్లి రమేష్, ఘట్కేసర్ మాజీ ఎంపీపీ బండారి శ్రీనివాస్ గౌడ్, డిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, అభవతిని నరసింహ , బద్దం జగన్మోహన్ రెడ్డి ,సామల సందీప్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,, నరి కాశయ, అయోధ్య రామయ్య, శ్రీనివాస్ గౌడ్, మోటుపల్లి శ్రీనివాస్, మీసాల రాజేష్ , కొమ్ము ప్రశాంత్ ,కొర్రెమల మాజీ సర్పంచ్ ఓరుగంటి వెంకటేష్ గౌడ్, నాగేష్ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.


## ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలి

- బీజేవైఎం నాయకులు చేకూర్త రాజశేఖర్ రెడ్డ



**శంకర్ పల్లి సెప్టెంబర్ 18 (జనంసాక్షి) :** ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు విడుదల చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేవైఎం నా యకులు చేకూర్త రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...రేవంత్ రెడ్డి సర్కారు మొ ద్దు నిద్ర వదిలి విద్యార్థుల భవిష్యత్తు కై పనిచేయాలని అన్నారు.కాంగ్రెస్ ప్ర భుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ,పీజీ, ఫార్మసీ, బీఈడీ, ఎంబీఏ, ఎం సీఏ, ఇంజినీరింగ్ విద్యాసంస్థలు మూతపడే పరిస్థితి వచ్చింది. దాదాపు13 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు పద్మ వ్యూహంలో చిక్కుకున్న మాదిరిగా ఉందని అన్నారు. కనీసము విద్యాశాఖ మంత్రిని కూడా నియమించి నటువంటి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వంకే దక్కిందని పేర్కొన్నారు.మరియు నిరసనలు,నిరాహార దీక్షలు, నిరవధిక బందు చేయనున్నట్లు ప్రకటిం చినప్పటికీ ఎందుకు నోరు మెదపడం లేదని అన్నారు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని విద్యార్థుల పక్షాన డిమాండ్ చేశారు.

## ఉప్పల్ నల్లచెరువులో శవం



**ఉప్పల్ సెప్టెంబర్ 18 (జనంసాక్షి):** ఉప్పల్ నల్లచెరువులో గుర్తుతెలియని మృతదేహం కనిపించిందని స్థానికుల పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఉప్పల్ పోలీసులు మృతదేహాన్ని గుర్తించారు. డీఆర్ఎఫ్ బృందం డెడ్ బాడీని వెలికి తీశారు. బాడీకి సంబంధించి ఆనవాళ్లు లేకపోవడంతో కొట్టుకొచ్చి ఉండొచ్చనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మహిళ గురుకుల డిగ్రీ కళాశాలలో

### బతుకమ్మ సంబరాలు



**శామీర్ పేట్ (జనంసాక్షి):** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల షామీర్ పేట్ లో గురువారం రోజున ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు . బతుకమ్మ పాటలు పాడుతూ లయ బద్ధంగా చప్పట్లు చరుస్తూ విద్యార్థులు కళాశాల అధ్యాపక బృందం కళాశాల బతుకమ్మ ఆడారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇష్రత్ తెలియ జేశారు. తెలంగాణ పండగ అయినటువంటి బతుకమ్మ ఆడడం పట్ల ప్రిన్సిపల్ హర్షం వ్యక్తం చేశారు. బతుకమ్మ ఆటలో ఉన్న. లయను బతుకమ్మ పాటలో ఉన్న గొప్ప తనాన్ని కళాశాల కల్చరల్ కోఆర్డినేటర్ అయినా జి.ధనవేణి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇష్రత్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ చేతన, అకాడమిక్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. స్రవంతి కల్చరల్ కోఆర్డినేటర్స్ జి ధనవేణి , అమ్ముల్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**కేశంపేట్, సెప్టెంబర్ 18 (జనంసాక్షి) :** మండల పరిధిలోని కొత్తపేట గ్రామానికి చెందిన కుమ్మరి రాములు మృతి చెందాడు. విషయాన్ని తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ పట్లూరి జగదీశ్వర్ రాములు మృతి పట్ల సంతాపాన్ని తెలిపి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. పట్లూరి జగదీశ్వర్ తో పాటు మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పరామర్శించిన వారిలో కడ్తాల శ్రీధర్ , అన్నం గారి బాలయ్య , పుట్నాల రాజు , పుట్నాల శేఖర్ ఉన్నారు.

# రక్తదానం - ప్రాణదానం

- మోడీ జన్మదినోత్సవం సందర్భంగా బిజెవైఎమ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం
- మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్



**హయత్ నగర్, సెప్టెంబర్ 18 (జనంసాక్షి):** రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ నియోజకవర్గం మనసురాబాద్‌లోని జిల్లా పార్టీ కార్యాలయం లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని, సేవా పక్షం కార్యక్రమాలలో భాగంగా జిల్లా బీజేవైఎం ఆధ్వర్యం లో రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ హాజరైనారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి మోడీ పుట్టిన రోజును సేవా కార్యక్రమాల రూపంలో జరపడం ఒక గొప్ప సంప్రదాయం అని వారు అన్నారు. రక్తదానం ప్రాణదానం, ప్రతి యువకుడు ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి మేలు చేయడం తో పాటు పార్టీకి మరింత బలం చేకూరుస్తాయని వారు పేర్కొన్నారు. యువతలో చైతన్యం పెంపొందించడం అత్యంత అవసరమని వారు తెలిపారు. రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సేవా పక్షం ద్వారా సమాజంలో బీజేపీ కార్యకర్తల సేవా భావం ప్రతిబింబిస్తుందని వారు అన్నారు. మోడీ గారి పుట్టిన రోజును సేవా దినోత్సవంలా జరపడం ప్రతి కార్యకర్తకు గర్వకారణమని వారు చెప్పారు. బీజేవైఎం ఆధ్వర్యంలో యువత ముందుండి రక్తదాన శిబిరాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. సమాజంలో అవసరమైనప్పుడు సేవ అందించడంలో బీజేపీ ఎల్లప్పుడూ ముందుంటుందని వారు తెలియజేశారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృత స్థాయిలో నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు బండారి భాస్కర్, బోల్గాం యశ్పాల్ గౌడ్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నరసింహారెడ్డి, కార్పొరేటర్లు కళ్ళెం నవజీవన్, మొద్దు లచ్చిరెడ్డి, రంగా నరసింహ గుప్తా, బద్దం ప్రేమ మహేశ్వర్ రెడ్డి, నాయకోటి పవన్ కుమార్, చింతల సురేందర్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్, జిల్లా కార్యదర్శులు నరేష్ యాదవ్, నూతి శ్రీనివాసరావు, వగ్గు సుందర్ నారాయణ, కార్యాలయ కార్యదర్శి ఎడ్ల అమరేశ్వర్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షులు, జిల్లా బీజేవైఎం నాయకులు అవినాష్ రెడ్డి, సిల్వేరి అనిల్, సాయిరాం గౌడ్, రాకేష్ యాదవ్, సీమ సోమనాథ్, శ్రవణ్ గౌడ్, అనిత రెడ్డి, బీజేపీ నాయకులు, మహిళా మోర్చా నాయకులు, బీజేవైఎం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయ నిధి

- కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు గుండె రాణి



**కేశంపేట, సెప్టెంబర్ 18 (జనంసాక్షి) :** అనారోగ్యం పాలై కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకుంటున్న పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు గుండె రాణి అన్నారు. మండల పరిధిలోని పాపిరెడ్డి గూడా గ్రామానికి చెందిన అబ్బి మణెమ్మకు మంజూరైన 50 వేల, అబ్బి అబ్రహం కు మంజురైన 24 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ సందర్బంగా రాణి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పేదల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టిని సారిస్తున్నాడని అన్నారు. అనంతరం లబ్దిదారులు సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ అబ్బి సుందరయ్య, నాయకులు చేవెళ్ల నర్సింలు, ఆంజనేయులు, బిక్షపతి పాల్గొన్నారు.

## ఓయూలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**ఓయూ సెప్టెంబర్ 18 (జనంసాక్షి):** ఓయూ విద్యార్థి నేత, కాంగ్రెస్ రాష్ట్ర పార్టీ నాయకులు వలిగొండ నరసింహ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కాలేజ్ ప్రాం గణంలో రేవంతన్న ప్రజా పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వలిగొండ నరసింహ మాట్లాడుతూ, రైతు ప్రజా సంక్షేమం, తెలంగాణ పునర్నిర్మాణం, సమగ్ర అభివృద్ధి, పారదర్శక నియామకాలు, సామాజిక న్యాయం, స్వేచ్ఛ సమాన అవకాశాలు అందిస్తూ దేశానికి తెలంగాణ రాష్ట్రాన్ని మోడల్ గా నిలపాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల పిల్లలకు విద్యనే వజ్రాయుధం అని, విద్యార్థి యువత మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు.



## అండర్ 14 క్రికెట్ జట్టు ఎంపిక



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 18(జనంసాక్షి):** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుండి అండర్ 14 క్రికెట్ జట్టును జోనల్ సెక్రటరీ సుశీల, ఆధ్వర్యంలో గురుకుల విద్య పీట్‌లో క్రికెట్ మ్యాచ్ నిర్వహించి యువకుల ప్రతిభను పరిశీలించి 16 మందిని సెలక్షన్ చేశారు. దసరా సెలవుల తర్వాత జిల్లా జట్టు ఎంపిక ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, టీడీలు నరసింహ, రాజు, యాదమ్మ, అప్సర నిస, కవిత, రాములయ్య, శేఖర్ శ్రీకాంత్, అంజి, పాల్గొన్నారు.


## యూరియా కోసం రైతుల ఆందోళన



**కేశంపేట, సెప్టెంబర్ 18 (జనంసాక్షి) :** యూరియా కొరతతో మండల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండల కేంద్రంలో యూరియా అందుబాటులో లేక వివిధ గ్రామాల రైతులు స్థానిక పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకొని ఆందోళన చేపట్టారు. విషయాన్ని తెలుసుకున్న కొత్తపేట సింగిల్ విండో చైర్మన్ గండ్ర జగదీశ్వర్ గౌడ్ పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకొన్నారు. రైతులు యూరియా కోసం ఎలాంటి ఆందోళన చెందవద్దని అన్నారు. రైతులందరికీ త్వరలో యూరియా అందజేస్తామని తెలిపారు. రైతులకు టోకెన్లు అందజేసి యూరియా అందుబాటులోకి వచ్చిన వెంటనే టోకెన్లు ప్రకారం యూరియా అందిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు తమ ఆందోళనను విరమించారు. అనంతరం పిఎసిఎస్ సిబ్బంది రైతుల వద్ద ఆధార్ కార్డులు తీసుకుని టోకెన్లు అందజేశారు.

# ఘనంగా ప్రధానీ నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

- ప్రధాని మోదీ జీవితమే మనకు స్ఫూర్తి
- భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు .రమేష్ కుమార్



**తాండూరు సెప్టెంబర్ 18(జనంసాక్షి):** దేశ ప్రధాని నరేంద్ర మోదీ జీవితం మనకు స్ఫూర్తిదాయకమని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు .రమేష్ కుమార్ అన్నారు.భారత ప్రభుత్వ ప్రధానీ నరేంద్ర మోడీ 75 వ జన్మదినం సందర్భించుకొని గురువారం తాండూర్ పట్టణంలోని తులసి గార్డెన్‌లో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ బీజేవైఎం ఏబీవీపీ విశ్వహిందూ పరిషత్ హిందు వాహిని బజరంగ్ దళ్ స్వచ్ఛంద సంస్థ నాయకులు యువకులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు రమేష్ కుమార్, పాల్గొని రక్తదాన శిబిరం ప్రారంబించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రధాని మోదీ జీవితమే మనకు స్ఫూర్తి అన్నారు. మోదీ 1950 సెప్టెంబర్ 17న గుజరాత్‌లోని వాడ్‌నగర్ గ్రామంలో జన్మించారు. సాధారణ కుటుంబంలో పుట్టి, చిన్నప్పటి నుంచే కష్టపడి ఎదిగారు. ఎనిమిదేళ్ల వయసులోనే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం (ఆర్‌ఎస్‌ఎస్)తో పరిచయం ఏర్పడి, సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం 1971లో పూర్తి స్థాయి కార్యకర్తగా ఆర్‌ఎస్‌ఎస్‌లో పనిచేశారు. 1985లో ఆయనను బీజేపీలో చేరగా క్రమంగా పార్టీ లోపల అగ్రస్థానాలకు ఎదిగారని గుర్తు చేశారు.అనంతరం దేశప్రధాని నరేంద్ర మోడీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సీనియర్ సభ్యులు సుభాన్ రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్ ,అసెంబ్లీ కన్వీనర్ రజనీకాంత్ ,మాజీ కౌన్సిలర్ సాహు శ్రీలత ,ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు గోపి, శ్రీహరి ,తాండూర్ బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు నాగారం మల్లేశం, బషీరాబాద్ అధ్యక్షులు జగన్ ముదిరాజ్, పెద్దేముల్ మండల అధ్యక్షులు వీరేందర్, తాండూర్ మండల్ ప్రధాన కార్యదర్శి మఠం మల్లు, జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు శ్రీకాంత్, బండారి జగదీష్ యాదవ్, దోమ కృష్ణ, చిదిరి కిరణ్ ముదిరాజ్, ప్రకాష్ ,మిట్టి శ్రీనివాస్, చందు, ప్రభాకర్ గౌడ్, సాయిలు, బబ్లు ,బసవరాజ్, యువకులు నరేంద్ర మోడీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబ సభ్యులకు

## ఆర్థిక సహాయం అందజేత



**కేశంపేట, సెప్టెంబర్ 18 (జనంసాక్షి) :** మండల పరిధిలోని బైరా?న్ పల్లి గ్రామానికి చెందిన గాదెకాడి కిష్టమ్మ మృతి చెందింది. విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎంపీపీ వై. రవీందర్ యాదవ్ మృతురాలి కుటుంబ సభ్యులకు 5 వేల, గ్రామ బీఆర్ఎస్ నాయకులు 6 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాదగిరిరావు , వెంకటేష్ యాదవ్, కృష్ణయ్య, యాదగిరి యాదవ్, బాబు యాదవ్, జి. నర్సిములు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్సీ



**కేశంపేట, సెప్టెంబర్ 18 (జనంసాక్షి) :**మండల పరిధిలోని కొత్తపేట , ఇప్పలపల్లి గ్రామాల లబ్ధిదారులకు ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. కొత్తపేట గ్రామానికి చెందిన కొండి రమేష్ , ప్యారసాని లక్ష్మమ్మ , ఇప్పలపల్లి గ్రామానికి చెందిన కొమ్ముగారి అశ్విత్, కొమ్ముగారి అక్షయ్ కుమార్ లకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేయించి స్థానిక నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... అధికార పార్టీ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై పెడుతున్న అక్రమ కేసులకు కార్యకర్తలు ఎవరు భయపడొద్దని అన్నారు. కార్యకర్తలు అందరికీ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూపాల్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, వెంకట్ రెడ్డి , యారం శేఖర్ రెడ్డి , ప్రభాకర్ రెడ్డి, నవీన్ కుమార్, ఈశ్వర్ రాజు , ఆంజనేయులు , జంగయ్య, శ్రీనివాస్, మల్లేష్ యాదవ్, యాదయ్య, జంగయ్య, నాగిళ్ల వెంకట్, నరేష్, సాజిద్, శ్రీనివాస్, కుమార్ గౌడ్, యాదయ్య గౌడ్, రజినీగౌడ్, జగన్ రెడ్డి, కృష్ణ, కర్నాటి దర్శన్, మహేందర్ రెడ్డి , లక్ష్మయ్య, వెంకటయ్య, సంతోష్, బాలు, విజయ్, లక్ష్మయ్య, నాగరాజు, ఫైజాల్, మల్లేష్, మురళి, శ్రీను, రామస్వామి , సత్తయ్య, వెంకటేష్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# గుంతల రోడ్డును మరమ్మత్తులు చేసిన


## కాంగ్రెస్ నాయకులు



**మర్పల్లి సెప్టెంబర్ 18 (జనంసాక్షి):** స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో మండలం వేగంగా అభివృద్ధి చెందుతుందని మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. గురువారం మర్పల్లి మండల కేంద్రంలోని శ్రీ సాయిబాబా మందిరం దగ్గర ఉన్న బ్రిడ్జి పైన రోడ్డు గుంతలు ఏర్పడి వాహనాలు రాకపోకడలకు ఇబ్బందిగా ఉండేది. స్పీకర్ ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు ఆ గుంతలను మట్టితో పోల్చి, కంకర చిప్స్ వేసి రాక పోకులకు అంతరాయం కలవకుండా మరమ్మత్తులు చేయించారు. ఈ కార్యక్రమంలో మర్పల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురేష్ యాదవ్, సహకార సంఘం వైస్ చైర్మన్ పసియోద్దీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగేష్, పంతూల్ భావి శ్రీనివాస్, దివాకర్, శ్రీనివాస్ రెడ్డి మోరంగపల్లి సురేష్, ఖయ్యూం, తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

**మొయినాబాద్ సెప్టెంబర్ 18 (జనంసాక్షి):** పరిసరాల పరిశుభ్రంతోనే ఆరోగ్యంగా ఉంటారని,ఎలాంటి రోగాలు ధరిచేరవని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్.రత్నం, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీరాంనగర్ ప్రభాకర్ రెడ్డిలు పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని బాకారం జిల్లా పరిషత్ పాఠశాలలో స్వచ్ఛత అనే కార్యక్రమాన్ని నాయకులు, కార్యకర్తలు కలిసి మండల కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని పాఠశాలలోని పరిశుభ్రతను నిర్వహించారు. ఈ సందర్భంగా పిచ్చిమొక్కలు, గుంతలను పూడ్చారు. వారు మాట్లాడుతూ... స్వచ్ఛత ఉన్నప్పుడే విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటూ విద్యనభ్యసిస్తారని తెలిపారు. ఆరోగ్యంగా ఉండేందుకు పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. నరేంద్రమోడీ దేశంలోని స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఓబీసీ కన్వీనర్ ఎల్లని వెంకటేష్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు దారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు శ్రీకాంత్, ఉపాధ్యక్షులు షాబాద్ కిషన్,నాయకులు నర్సింహ్మారెడ్డి, జ్ఞానేశ్వర్, శ్రీనివాస్ గౌడ్,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి

- టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్



**మొయినాబాద్ సెప్టెంబర్ 18 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాల భివృద్ధి సాధ్యమని టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్ పేర్కొన్నారు. మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామంలో ఎంపీ నిధులు రూ.5లక్షలతో సీసీ రోడ్డు పనులను ఆయన స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో అంతర్గత రోడ్లు అభివృద్ధి చెందినప్పుడే పరిశుభ్రత ఉంటుందన్నారు. రాజ్యసభసభ్యులు అనీల్ కుమార్ యాదవ్ కృషితో ప్రభుత్వం ద్వారా రూ. 5 లక్షల నిధులు మంజూరు చేయడం అబినందనీయ మన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అండగా నిలుస్తుందని చెప్పారు. అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలతో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందరి మంత్రులతో కలిసి పనిచేస్తుండడం రాష్ట్రానికే గర్వకారణమని తెలిపారు. బీసీ కులగణతో దేశంలోనే తెలంగాణ రాష్ట్రానికి ఎంతోమంచిపేరు లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యాదగిరి. గ్రామ ప్రత్యేకాధికారి అహ్మద్, చేవెళ్ల నియోజకవరం యువజన కాంగ్రెస్ నాయకులు నిరంజన్ గౌడ్, గామ కాంగ్రెస్ అధ్యక్షులు గౌరీ రవి, బుచ్చయ్య, ఎల్లయ్య, కృష్ణ, మల్లేష్, గణేష్, రాకేష్, కుమ్మరి సురేష్, , సంపత్, శ్రీకాంత్, అశోక్, శంకర్ పాల్గొన్నారు.

# నేడు డయల్ యువర్ డిఎం కార్యక్రమం



**తాండూరు సెప్టెంబర్ 18 (జనంసాక్షి):** తాండూరు డిపో పరిధికి సంబంధించి శుక్రవారం సాయంత్రం 04 గంటల నుంచి 5 గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహించడం జరు గుతుందని డిపో మేనేజర్ సురేష్ కుమార్ తెలిపారు. ప్రయాణికుల సమస్యలపై సెల్ నెంబరు -9959 226251కు ఫోన్ చేయాలని కో రారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

# డాక్టర్ ఏనుగు నర్సింహారెడ్డికి విపంచి

## ఫౌండేషన్ బృందం చేసన్మానం

**హయత్ నగర్, సెప్టెంబర్ 18 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ డైరెక్టర్ గా ప్రముఖ సాహితీవేత్త, రచయిత డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి నియామకం సందర్భం గా విపంచి ఫౌండేషన్ బృందం హైదరాబాద్ లోని భాషా సాంస్కృతిక శాఖ కార్యాలయంలో నరసింహారెడ్డికి పుస్తక బహుకరణ, శాలువతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విపంచి ఫౌండేషన్ ఛైర్మన్, గ్రామీణ గ్రంథాలయ ఉద్యమకారులు అనుముల శ్రీనివాస్, గడ్డం సత్యనారాయణ, జ్యోతిష పరిశోధకులు కూరెళ్ళ నరసింహా చారి, శివ శెట్టి శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



## లంబాడీల ఆత్మగౌరవ సభలను విజయవంతం చేయండి



**కేశంపేట్, సెప్టెంబర్ 18(జనంసాక్షి) :** హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద నేడు నిర్వహించే ఐక్య లంబాడీల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు జరుపుల రాజు నాయక్, ప్రధాన కార్యదర్శి యస్. రూప్లా నాయక్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ సభకు పార్టీలకు అతీతంగా లంబాడీ సోదరులు హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో కిషన్ నాయక్, భాస్కర్ నాయక్, వీరేందర్ నాయక్, జగన్ నాయక్, శంకర్ నాయక్, దేవుజా నాయక్, రాజు నాయక్, దశరథ్ నాయక్ , చందర్ నాయక్, రవి నాయక్ పాల్గొన్నారు.

## దత్తాత్రేయను కలిసిన బజారు భిక్షపతి



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 18 (జనంసాక్షి):** హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయను ప్రముఖ సంఘ సేవకుడు బజారు భిక్షపతి మర్యాద పూర్వకంగా కలిశారు. దసరా పండుగ వేడుకల సందర్భంగా దత్తాత్రేయ నిర్వహిస్తున్న 'అలయ్ బలయ్' కార్యక్రమం నేపథ్యంలో పలువురి ఆధ్వర్యంలో దత్తన్నను కలిసి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. అలయ్ బలయ్ కార్యక్రమం సామాజిక సమైక్యత, సేవా భావనలను ప్రోత్సహించి ఐక్యతా భావాన్ని బలోపేతం చేసే కార్యక్రమంగా అభివర్ణించారు. రాజకీయాలకు అతీతంగా వివిధ రంగాల ప్రముఖులను ఏకతాటిపైకి తీసుకొచ్చి సమైక్యతా భావనను బలోపేతం చేసే ఈ కార్యక్రమం అసాధారణమైనదని ప్రశంసించారు. బండారు దత్తాత్రేయ సేవలు దేశం, రాష్ట్రాల అభివృద్ధికి మరింత ఉపయోగపడాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి గణం నరసింహ కురుమ తదితరులు పాల్గొన్నారు.

### అధికారులు నిర్లక్ష్యం వీడాలి

## సిపిఐ కార్యదర్శి ఉమామహేష్..

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 18 (జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో మున్సిపల్ మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం విడాలని మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శి ఉమామహేశ్వర్ అన్నారు.గాజులరామారం డివిజన్ పరిధిలోని రావినారాయణ రెడ్డి నగర్ నుండి గాలి పోచమ్మ బస్తికి వెళ్లే దారిలో డ్రైనేజీ పనులు అస్తవ్యస్తంగా ఉన్నాయని, మరోవైపు స్థానికులు రోడ్డుకు పై మట్టి కుప్పలు పోసి,రాకపోకలకు కలిగించడం మరింత ఇబ్బందిగా మారిందని ప్రజలు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ తమకేమి పట్టనట్లు, నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్నారని సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఈ.ఉమామహేష్,స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇటువంటి పరిస్థితి వలన విద్యార్థులు, పాదాచారులు,వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే ఆయా ప్రాంతాలలో ఏర్పడిన సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అధికారులను కోరుతున్నారు.



# ఉపాధ్యాయుడు చెన్నారెడ్డికి అరుదైన గుర్తింపులి

- స్వామి నారాయణ గురుకుల ఉపాధ్యాయుడు పి.చిన్నారెడ్డికి అరుదైన గుర్తింపు
- సహోదయ స్కూల్స్ కాంప్లెక్స్ వారి ఇన్స్పైరింగ్ టీచర్ అవార్డ్ ప్రధానం



**మొయినాబాద్ సెప్టెంబర్ 18(జనంసాక్షి) :** విద్యార్థులలో విద్యా విలువలు, ఆత్మవిశ్వాసం, సాంస్కృతిక అవగాహన పెంపొందించడంలో నిరంతర కృషి చేస్తున్న చెన్నారెడ్డికి అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. హైదరాబాద్ సహోదయ స్కూల్స్ కాంప్లెక్స్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ప్రదానం చేసే ఇన్స్పైరింగ్ అవార్డును ఆయనకు ప్రదానం చేశారు. మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని హిమాయత్ నగర్ లో గల శ్రీ స్వామి నారాయణ గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న చెన్నారెడ్డికి అరుదైన గుర్తింపు లభించిం ది.ఈ కార్యక్రమంలో పలువురు విద్యావేత్తలు, పాఠశాలల యాజమాన్య ప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తు కోసం చెన్నారెడ్డి చేస్తున్న కృషి ప్రశంసనీయమని, ఆయన సేవలు విద్యా రంగానికి ఆదర్శమని వక్తలు కొనియాడారు.అవార్డును స్వీకరించిన అనంతరం చెన్నారెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులు దేశ భవిష్యత్తు వారికి ప్రేరణనిచ్చే సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా తీర్చిదిద్దడం నా కర్తవ్యం ఈ అవార్డు మరింత బాధ్యతను గుర్తు చేస్తుందని పేర్కొన్నారు. స్వామి నారాయణ గురుకుల స్కూల్ యజమాన్యం స్వామీజీలు వల్లభ దాస్ జీ, హరి వల్లభ దాస్ జీ, విశ్వ దర్శన దాస్ జీ వారు మాట్లాడుతూ... ఈ అవార్డు చెన్నారెడ్డి కృషికి లభించిన మరొక మైలురాయిగా భావిస్తున్నామని విద్యార్థుల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మా పాఠశాల ప్రతినిధి చెన్నారెడ్డి, హైదరాబాద్ సహోదయ స్కూల్స్ కాంప్లెక్స్ వారిచే 'ఇన్స్పైరింగ్ అవార్డు' అందుకోవడం మా గురుకులానికి గర్వకారణమని తెలిపారు.ఇది కేవలం వ్యక్తిగత గౌరవం మాత్రమే కాకుండా, మా పాఠశాల సిద్ధాంతాలు శ్రద్ధ, శీలం, సేవకు లభించిన గుర్తింపుగా భావిస్తున్నామని విద్యార్థులకు స్ఫూర్తి, సమాజానికి సానుకూల మార్పు తీసుకురావాలనే మా లక్ష్యం వైపు ఇది మరింత బలాన్ని అందిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఈఓ .సతీష్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఆర్.కె.ప్రవీణ్ కుమార్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# నాటి నైజాం, నేటి మోడీ సర్కారు పాలన ఒక్కటే

- చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపి, ఆర్ఎస్ఎస్
- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.వీరయ్య




**నిజాంపేట్ సెప్టెంబర్ 18(జనంసాక్షి):** ఆ కాలం నాటి నైజాం పాలన, నేడు కేంద్రంలో నడుస్తున్న మోడీ పాలనలో తేడా ఏమీ లేదుని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.వీరయ్య అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సభ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్.వీరయ్య హాజరై మాట్లాడుతూ. నేడు కేంద్రంలో కేంద్ర మంత్రిగా రాజనాథ్ విధులు నిర్వహిస్తున్న రాజ్ నాథ్ సింగ్ చెప్పేవన్నీ అన్ని అబద్ధాలే అన్నారు. విమోచన దినం అనేది పెద్ద అబద్ధం అన్నారు. ట్రంప్ పెత్తనం చేస్తుంటే మోడీ తల వంచుకుంటూ ఉన్నారని . కేంద్ర మంత్రులకు దేశ భక్తులుగా చెప్పుకునే అర్హత వారికి లేదని, అది దేశ ద్రోహుల గ్యాంగ్ రా అభివర్ణించారు. . తెల్ల దొరల కోసం పని చేసిన వారు దేశ ద్రోహులే అన్నారు. హైదరాబాద్ పోరాటంలో బిజెపి ఆనవాళ్లు లేనే లేవని అన్నారు. నాటి రాజకర్లకు, నేటి ఆర్ ఎస్ ఎస్ కార్యకర్తలకు పెద్ద తేడా ఏమీ లేదని , ప్రధాని మోడీ రాజుగా వ్యవహరిస్తుండటం బాధాకరం మన్నారు . నిజాం కాలంలో భాషాధిక్యం ఉండేది అని, నేడు ఇంకా బానిస మనస్తత్వం పోలేదని . అప్పట్లో ఉర్దూ, నేడు హిందీని బలవంతంగా రుద్దుతున్నారని తెలిపారు. సిపిఎం పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి పి.సత్యం మాట్లాడుతూ. తెలంగాణలో పేదలకు భూములు పంచిన ఘనత కమ్యూనిస్టులదేనని నాడు భూమి, భుక్తి,విముక్తి కోసం దున్నేవానికి భూమి కావాలని, వెట్టి చాకిరి మట్టు పెట్టాలని సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కుల, మతాలకు అతీతంగా ప్రజలందరూ ఐక్యంగా సాగించిన పోరాటమని తెలిపారు. ఈ పోరాటాన్ని మతోన్మాద శక్తులు కుల మతాల మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరించి చరిత్రను వక్రీకరిస్తున్నారని ఇలాంటి మతోన్మాద శక్తులకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, బాచుపల్లి మండల కార్యదర్శి బి.వెంకటరామయ్య, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రాథోడ్ సంతోష్, సిపిఎం పార్టీ బాచుపల్లి మండల కమిటీ సభ్యులు బాలవెంకటేశ్వరరావు, కృష్ణయ్య, సూర్య ప్రకాష్,చంద్రశేఖర్ సిపిఎం సీనియర్ సిహెచ్ కృష్ణారావు సిపిఎం నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత తోనే మెరుగైన వాతావరణం

- దేవనూర్ కార్యదర్శి పావని రెడ్డి

**తాండూరు సెప్టెంబర్ 18(జనంసాక్షి):** పరిసరాల పరిశుభ్రత తోనే మెరుగైన వాతావరణం లభిస్తుందని దేవనూర్ కార్యదర్శి పావని రెడ్డి పేర్కొన్నారు. గురువారం యాలాల మండలం దేవనూర్ గ్రామంలోని ప్రధాన రోడ్లతో పాటు పరిసరాలను పరిశుభ్రపరిచారు.ఈ సందర్భంగా దేవనూర్ కార్యదర్శి పావని రెడ్డి మాట్లాడుతూ.. స్వచ్ఛతాహి సేవలో భాగంగా ప్రధాన రోడ్లలో పేరుకుపోయిన చెత్తను తొలగించడం జరిగింద ని తెలిపారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఇంటి పరిసర ప్రాంతాల్లో నీటి నిల్వలు ఉండకుండా జాగ్రత్తలు వహించాలని తెలిపారు. అదేవిధంగా గ్రామ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గ్రామానికి చెందిన యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి శ్రమదానంలో పాల్గొనడం గర్వకారణం అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, మహిళలు ఉన్నారు.



## శామీర్ పేట్ మండల తహశీల్దార్ యాదగిరిరెడ్డికి శుభాకాంక్షలు తెల్పిన నాయకులు



**శామీర్ పేట్ (జనంసాక్షి):** శామీర్ పేట్ తహాశీల్ధార్ యాదగిరిరెడ్డి పుట్టినరోజు సందర్భంగా నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహులు యాదవ్, కాంగ్రెస్ నాయకులు కంతం క్రిష్ణా రెడ్డి, సీనియర్ ఉద్యమకారులు కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అఫ్జల్ ఖాన్, మహ్మద్ నిసార్ అహ్మద్ ఖాన్ , నర్సింహా రెడ్డి ఆయన ఛాంబర్‌లో శాలువా కప్పి సన్మానించి పుట్టినరోజు శుభా కాంక్షలు తెలిపారు. ఇలాగే మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని , క్రమశిక్షణతో పని చేస్తు అనతి కాలంలోనే మంచి పేరు తెచ్చుకున్న తహాసిల్ధార్ యాదగిరి రెడ్డి కి తప్పకుండా దేవుని ఆశీస్సులు సదా ఉంటాయని తెలిపారు.

# డీఏలను, పిఆర్ సిని వెంటనే అమలు చేయాలి

**– టీఎసయుటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.వెంకటప్ప**



**చేవెళ్ల, సెప్టెంబర్ 18 (జనంసాక్షి):** ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు రావల సిన 5పెండింగ్ డీఏలను, పిఆర్ సిని తక్షణమే విడుదల చేయాలని టీఎస యుటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.వెంకటప్ప పేర్కొన్నారు. చేవెళ్ల మండల ంలోని వివిధ పాఠశాలను టీఎసుటీఎఫ్ చేవెళ్ల కమిటీ సందర్శించి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్ ను అమలు చేయాలని కోరారు. 30 నుండి 40సంవత్సరాలు సర్వీస్ చేసిన ఉద్యోగికి రిటైర్డ్ అయిన తరువాత పెన్షన్ లేకపోవడం అన్యా యం. ఆ కుటుంబం పరిస్థితి ఇబ్బందికరంగా ఉంటు ఉందన్నారు. సీపీఎస్, యుపీఎస్ విధానాలు ఏవి కూడా కటుంబానికి భద్రతను ఇవ్వవు. కావునా ఓపీఎస్ను అమలు చేయాల్సిందేనని తెలిపారు. ఆనంతరం జిల్లా కార్యదర్శి మహమ్మద్ అక్బర్ మాట్లాడుతూ... పెండింగ్లో ఉన్న బిల్లులన్నింటిని వెంటనే ఉపాధ్యాయుల ఖాతాలో జమ చెయాలని అన్నారు. అన్ని పాఠశాలల్లో నాన్ టీచింగ్ సిబ్బందిని నియమించాలని కోరారు. ఉపాధ్యాయలకు బోధనేతర పనులు కేటాయించవద్దని, ఆన్లైన్ పనులు చేయడానికి ప్రత్యేకమైన సిబ్బం దిని కేటాయించి, ఉపాధ్యాయులను తరగతి గదికే పరిమితం చేయాలని అప్పుడే పిల్లలకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి. అక్బర్, జిల్లా కమిటీ సభ్యులు కిరణ్. మహేందర్ రెడ్డి, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రవీణ్ కుమార్, కె.నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్ పెంచాలని తహసిల్దార్‌కు వినతి పత్రం



**మర్పల్లి సెప్టెంబర్ 18 (జనంసాక్షి):** వికలాంగులకు 6 వేలు వృద్దులు, వితంతు వులు, ఒంటరి మహిళలకు, డయాలసిస్ పేషంట్లకి, కిడ్నీ పేషంట్లకి 4 వేలు, కండరాల బలహీనత గళ్ళ వారికి 15 వేల పింఛన్ పెంచాలని వికారాబాద్ జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కోడిగంటి మల్లికార్జున్ పేర్కొన్నారు. గురువారం మర్పల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, వికలాంగుల హక్కుల పోరాట సమితి చేయూ త, పింఛన్ దారుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ కార్యాలయంలో ధర్నా నిర్వహించి తహసిల్దార్ పురుషోత్తంకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికార కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో నిర్లక్ష్యం సరికాదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం పింఛన్దారుల అందరికీ పింఛన్లు వెంటనే పెంచాలని లేనియెడల మందకృష్ణ మాదిగ నాయకత్వంలో పింఛన్దారుల పక్షాన ప్రభుత్వం పై పోరాటం ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చేయూత పింఛన్దారుల హక్కుల పోరాట సమితి వికారాబాద్ జిల్లా అధ్యక్షురాలు మంజుల రెడ్డి, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు దప్పు జగన్ మాదిగ, మండల ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తుమ్మలపల్లి నర్సింలు, అనిలా, యాదమ్మ, పద్మమ్మ, అనసూయ, భాగ్య, యాదమ్మ, పుష్ప, తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులలో నాణ్యత పాటించాలి

**మల్కాజిగిరి,సెప్టెంబర్18(జనంసాక్షి):** అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ పేర్కొన్నారు. గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మిర్జాలగూడ లో 10 లక్షల రూపాయల తో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణం పనులను ఆమె గురువారం సర్కిల్ ఏఈ దివ్య జ్యోతితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలు పాటించి నిర్ణీత సమయానికి ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మేకల రాము యాదవ్ పార్టీ నేతలు కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థి, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

- ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



**హయత్ నగర్, సెప్టెంబర్ 18 (జనంసాక్షి):** తెలంగాణ విద్యార్థి, నిరుద్యోగ సోదరుల ఆకాంక్ష రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ రెండు లక్షల ఉద్యోగాల కల్పన, ప్రభుత్వ జాబ్ క్యాలెండర్, గ్రూప్1 లో జరిగిన అవకతవకలు, ప్రభుత్వం వైఫల్యం కారణంగా గత సంవత్సరం కాలంగా నష్టపోతున్న విద్యార్థి నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు నాలుగు రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన అశోక్ ని పోలీసులు వనస్థలిపురం ఏరియా హాస్పిటల్ కు తరలించా రు. విషయం తెలుసుకున్న ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గురువారం అశోక్ ని వనస్థలిపురం ఏరియా హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించి, వారి ఆరోగ్యం గురించి డాక్టర్లని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రభుత్వనికి చిత్తశుద్ధి ఉంటే విద్యార్థి, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో వనస్థలిపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి, డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.



కాప్రా (జనంసాక్షి): తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావును నాగారం మాజీ చైర్మ న్ చంద్రారెడ్డి,మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, నక్క కిషోర్ గౌడ్, మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అక్కల సురేష్ కుమార్ పాల్గొన్నారు.

# టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన ఎల్బీనగర్ కమిటీ



**హయత్ నగర్, సెప్టెంబర్ 18 (జనంసాక్షి):** ఎల్బీ నగర్ నియోజ కవర్గం లో ఇటీవల నూతనంగా ఎన్నికైన తెలంగా ణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) కమిటీ నాయకులు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ను గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా వారు మామిడి సోమయ్య కు శాలువా కప్పి, బొకే అందించి అభినందనలు తెలిపారు. ఫెడరేషన్ రాష్ట్ర ఉపా ధ్యక్షుడు, జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం ను కుడా అభినందించారు. పలువురు కొత్త జర్నలిస్టులు సం ఘం సభ్యత్వం తీసుకున్నారు. ఈ కార్యక్రమం లో ఫెడరేష న్ రాష్ట్ర కౌన్సిల్ పొట్లపల్లి అశోక్ కుమార్ గౌడ్, జిల్లా కమిటీ సభ్యుడు సానేం శ్రీనివాస్ గౌడ్, ఎల్బీనగర్ నియో జకవర్గం కోశాధికారి నంబి పర్వతాలు, ఉపాధ్యక్షులు రషీద్, సలహాదారుడు కిరణ్, కార్యవర్గ సభ్యులు మాధగోని శ్రీనివాస్ గౌడ్, సభ్యులు రామకృష్ణ గౌడ్, లక్ష్మీనారాయణ, గౌరయ్య గౌడ్, మారేపల్లి అశోక్, గిలకత్తుల శ్రీనివాస్, వేముల రమేష్, మురళీమోహన్, నవనీత్ పాల్గొన్నారు.

# ఈసీఐఎల్ కంపెనీలో మహిళల భద్రతపై అవగాహన సదస్సు

**కాప్రా సెప్టెంబర్ 18 (జనంసాక్షి) :** మహిళలకు పోలీస్ శాఖ, చేగుడా పోలీస్ స్టేషన్ సిఐ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఈసీఐఎల్ కంపెనీలో మహిళలకు గృహింస, షీటీం, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహిం చారు.కుషాయిగూడ చైల్డ్ అండ్ విమెన్ వెల్ఫేర్ సిడి డబ్ల్యు టీమ్ కౌన్సిలర్లు షారోన్, శ్రీమతి సవిత మహిళలకు సి డి డబ్ల్యూ సేవల గురించి వివరించారు. కార్యక్రమాల గురిం చి అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించబడింది. నల్గొండ జాగృతి పోలీస్ కళాబృందం తమ పాటల ద్వారా మహిళలకు అవగాహన కల్పించింది. మహిళల భద్రత, సహాయం కోసం ముఖ్యమైన హెల్ప్‌లైన్ నంబర్ల ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమం కుషాయిగూడ పోలీస్ ఎ స్సై బి. శ్రీనివాస్, జాగృతి పోలీస్ కళాబృందం, సి బి డబ్ల్యు సిబ్బంది, ఈసీఐఎల్ కంపెనీ సిబ్బంది ,పాల్గొన్నారు.





# మానవత్వం చాటిన జర్నలిస్టులు



**హయత్ నగర్, సెప్టెంబర్ 18 (జనంసాక్షి):** త్రినేత్రం దినపత్రికలో జర్నలిస్టుగా పనిచేస్తున్న బసవోజు నాగేశ్వర చారి కి అకస్మాత్తుగా ఆక్సిడెంట్ కు గురై ఎడమ కాలు విరిగిన విషయం తెలుసుకొని టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు పొట్లపల్లి అశోక్ కుమార్ గౌడ్ ఆధ్వర్యం లో వనస్థలిపురం లోని రమాదేవి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నాగేశ్వర చారిని పరామర్శించి, పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. వారు త్వరగా కోలుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గిలకత్తుల శ్రీనివాస్, వేముల రమేష్, మాధగోని శ్రీనివాస్ గౌడ్, పర్వతాలు, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలోని వివిధ పాఠశాలల్లో సేవ్ టీచర్స్ సభ్యత్వ నమోదు




**యాచారం, సెప్టెంబర్ 18(జనం సాక్షి):** సేవ్ టీచర్స్ యాచారం మండల అధ్యక్షులు ముచర్ల విజ య్ కుమార్ ఆధ్వర్యంలో యాచా రం మండలంలోని వివిధ పాఠ శాలలో సభ్యత్వం నమోదు కమా న్ ప్రారంభించారు. ముఖ్య అతితు లుగా రాష్ట్ర అధ్యక్షులు బత్తుల మధుకర్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు బత్తుల మహేందర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవ్ టీచర్స్ సంగం పై నమ్మకంతో సభ్యత్వం తీసుకున్నా ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.జీవో 317 ద్వారా జిల్లాలోకి క్యాడర్ స్ట్రెంగ్త్ కు మించి వివిధ జిల్లాల నుండి వచ్చిన వారిని వెనక్కి పంపే వరకు న్యాయం పోరాటంతో పాటు ప్రత్యక్ష పోరాటం చేస్తాము అని అన్నారు. రాజ్యాంగం ద్వారా స్థానికులకు 371డి రాష్ట్రపతి ఉత్తర్వులు ద్వారా కల్పించిన హక్కుల రక్షణకు కృషి చేస్తామన్నారు.పిఆర్‌సి అమలు,పెండింగ్ డిఏలు, పెండింగ్ మెడికల్ జిపిఎఫ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# విద్యా వ్యవస్థలో మార్పులు ఎప్పుడు ? మెరుపులు ఎప్పుడు ?



**హైదరాబాద్ సెప్టెంబర్ 18 (జనంసాక్షి):** నేటి బాలలే రేపటి పౌరులు అనే సూత్రాన్ని మర్చిపోయినట్టు ఉంది, ఎప్పటికప్పుడు కాలానుగుణంగా మార్చుకోవాల్సిన విద్యావ్యవస్థలు బూజుపట్టిపోయి ఉన్నాయి, మారుస్తున్నాము, మారుస్తాము అని చెప్తున్నా నాయకులూ ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ విద్యావ్యవస్థలో మార్పులు, చేర్పులు లేవు. బాల్యం నుంచే రాజ్యాంగం పట్ల అవగాహనా కలిపిస్తూ, చట్టాలను, వ్యవస్థలను గౌరవించేలా చర్యలు చేపట్టితే బాల్యం నుంచే బాధ్యతలు గుర్తెరిగి పెరుగుతారు, వచ్చే భవిష్యత్తు అంతా సాంకేతికమయమే, ప్రతి సాంకేతికం ఒక మెరుపు, మరి అలాంటి మెరుపులను విద్యార్థులకు అవహగానా కలిపించకపోతే అందరి వద్ద సర్టిఫికెట్స్ మాత్రమే ఉంటాయి, చదువుపట్ల, సాంకేతికపట్ల పట్టు ఉండదు, మరి ఎప్పటికి మారుతుందో అనేది ఎప్పటికప్పుడు ప్రశ్నర్థకంగానే మిగిలిపోతుంది, ప్రతి తల్లిదండ్రి కోరిక పిల్లలు ఉన్నతంగా ఎదగాలి అనే తాపత్రేయం, అందుకు అనుగుణంగానే ఆకర్షణంగా తయారైన విద్యాసంస్థలపైననే మక్కువ చూయిస్తున్నారు, ఎంత వరకు బాధ్యత తీసుకుంటారు అనే విషయాలను ఇటు తల్లి దండ్రులు వదిలేస్తున్నారు, అటు నిజంగా ఉన్నతమైన విద్యా ప్రమాణాలు పాటిస్తున్నారా అనేది చూడడం ప్రభుత్వం కూడా వదిలేస్తుంది, తల్లిదండ్రులు నష్టాలకు, కష్టాలకు సిద్దపడే ఆకర్షణీయంగా కనిపించే విద్యాసంస్థలలోనే చేరుస్తున్నారు, కొత్తగా మళ్ళీ తల్లిదండ్రులు నష్టపోయేది ఏమి లేదు, పూర్తిగా నష్టపోయేది విద్యార్థులే, రేపటి పౌరులే. ప్రభుత్వ ఉపాధ్యాయులను, సర్వేలకోసం, ఇతర పనులకోసం ప్రభుత్వమే వినియోగించుకుంటుంది, చదువు అంటే జీవితం, ఆ జీవితాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత అందరి ఉపాధ్యాయుల మీద ఉంటుంది, విద్యార్థులకు అన్ని సమాజం, సామాజికం, కుటుంబపరిస్థితుల పట్ల అవగాహనా కలిపిస్తూ క్షుణంగా అన్ని విశదీకరిస్తూ, విద్యను నేర్పిస్తూ వాళ్లకు భవిష్యత్తు పట్ల నమ్మకాన్ని కలిగించేలా బాధ్యతలను అలవర్చుకునేలా నెరిపించాలి, కానీ అటు ప్రైవేట్ ఉపాధ్యాయులు ఆ ప్రైవేట్ సంస్థల యజమానాలు చెప్పినట్టు సిలబస్ పూర్తీ చేయాలి అనే నిబంధనతో పూర్తీ చేస్తారు, వాళ్లకు చదువు వచ్చిందా లేదా అనేది అనవసరం, చదువుతో పాటు బాధ్యతలను నెరిపించాలి అనే విషయాన్ని ఉపాధ్యాయులు మర్చిపోయారు, వాళ్ళకు ఉంటే మానసిక వత్తిడి వలన, ఇటు ప్రభుత్వ ఉపాధ్యాయులు అయినా, అటు ప్రైవేట్ ఉపాధ్యాయులు అయినా విద్యార్థులకు ఎం నేర్పిస్తున్నాము, కేవలం బట్టి పట్టించడం, పుస్తకాలలో ఉన్నది మెదడులో ఎక్కించడం అంతవరకే చేస్తున్నారు, ఇలానే ఉన్న విద్యార్థులు కొత్తగా ఎం నేర్చుకుంటారు, సమాజం పట్ల, కుటుంబ బాధ్యవ్యాల పట్ల అవగాహనా ఎలా వస్తుంది అనేది ఎవ్వరు ఆలోచించారు, వాళ్లలోఎలాంటి నైపుణ్యం ఉంది, ఎలాంటి ప్రవర్తన ఉంది అనేది ఏది కూడా అవసరం లేదు, కేవలం పుస్తకాలూ పూర్తీ చేశామా లేదా అనేది మాత్రమే చేస్తున్నారు, ఎప్పుడు మారుతుంది విద్యావ్యవస్థ ? విద్యార్థులలో మెరుపులు ఎప్పుడు చూస్తారు ? స్వాతంత్ర్యం వచ్చి డెబ్భై ఐదు సంవత్సరాలు దాటినా నేటికీ ప్రభుత్వ పాఠశాలలో మూత్రశాలలు, మరుగుదొడ్లు లేకపోవడం శోచనీయం. విద్యావ్యస్థలో తీవ్రమైన సమూల మార్పులు రాకపోతే పాఠశాలలు మాత్రమే ఉంటాయి. భావిభారత నిర్మాతలు అని పిలువబడే పౌరులు ఉండరు. బట్టి పట్టే యంత్రాలు మాత్రమే ఉంటాయి. విద్యా ఎప్పటికి వ్యాపారంగానే కొనసాగుతుంది.

**డాక్టర్. వై. సంజీవ కుమార్,**
**ఫౌండర్ , ప్రెసిడెంట్,**
**స్కై ఫౌండేషన్.**
**9393613555,**
**9493613555.**



# ప్రధాని జన్మదినంతో విజయవంతంగా రక్తదానం



రాజేంద్రనగర్,సెప్టెంబర్18(జనంసాక్షి): భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం రాజేంద్రనగర్ డివిజన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరము ఉప్పరపల్లిలోని ఓ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. పెద్ద ఎత్తున నిర్వహించిన రక్తదాన శిబిరంలో దాతలు రక్తాన్ని దానం చేసి ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్, మల్లారెడ్డి, సత్యనారాయణ, బొక్క బాలిరెడ్డి, బాబూరావు, సోల్జర్ రెడ్డి,వనిత రెడ్డి,షాబాద్ ,విజయ్ ,బాలకృష్ణ,శ్రీకాంత్ రెడ్డి,వాసు, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, పవన్ ,వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి,కవిత,సరిత రెడ్డి,అంబిక,పద్మావతి,స్వప్న రెడ్డి,రాకేష్ గౌడ్,రవికాంత్,విజయ్ యాదవ్, శివ, గోపాల్ ముదిరాజ్ ,వంశీ పుస్తకాల,సుధాకర్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# వరాత్రుల పూజా కార్యక్రమాలలో పాల్గొనాలని పద్మా రెడ్డికి (సీసీఎస్) ఆహ్వానం



**కాప్రా (జనంసాక్షి):** చర్లపల్లి డివిజన్ నాగార్జున నగర్ కాలనీ ఫేస్ వన్ లోని మహా గౌరీ యూత్ సభ్యులు శరన్న నవరాత్రుల సందర్భంగా దుర్గా మాత అమ్మవారిని ఏర్పాటు చే స్తున్నారు. నవరాత్రి పూజా కార్యక్రమాలకు చర్లపల్లి డివిజన్ కాలనీల సమాఖ్య అధ్యక్షు లు ఏంపల్లి పద్మారెడ్డిని యూత్ సభ్యులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నవరాత్రుల పూజా కార్యక్ర మాల్లో పాల్గొని, అమ్మవారి అనుగ్రహంకు పాత్రులు కాగలరని కోరారు.

ఈ కార్యక్ర మంలో మహాగౌరీ యూత్ సభ్యులు రేవంత్, శీను, సంతోష్, మాదేశ్, పాల్గొన్నారు.

# తెలంగాణ విమోచన దినోత్సవాన్ని దాచిపెట్టే కాంగ్రెస్

- **బీఆర్ఎస్: డా. బూర నర్సయ్య గౌడ్**



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 18(జనంసాక్షి):** తెలంగాణ తల్లి పేరు కూడా చెప్పుకోలేని స్థితిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఉన్నాయని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ డా. బూర నర్సయ్య గౌడ్ విమర్శించారు.గురువారం ఆయన రాష్ట్ర బిజెపి కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ, "తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరపడం బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలకు సాధ్యపడలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం దీనిని సమైక్యతా దినోత్సవంగా మార్చింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పుడు ప్రజాపాలన దినోత్సవం పేరిట తప్పించుకుంటోంది. వీరంతా తెలంగాణ ఆత్మగౌరవాన్ని, వేలాది అమరవీరుల త్యాగాలను అవమానపరుస్తున్నారు అని అన్నారు. సర్దార్ వల్లభభాయ్ పటేల్ నేతృత్వంలో భారత సైన్యం ఐదు రోజుల్లోనే ఆపరేషన్ పోలో ద్వారా నిజాం రజాకార్లను ఓడించి, తెలంగాణకు స్వాతంత్ర్యం తెచ్చిందని గుర్తుచేశారు. "అందుకే సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవంగా జరుపుకోవాలి" అని స్పష్టం చేశారు .కర్ణాటక, మహారాష్ట్రలో కాంగ్రెస్ ప్రభుత్వాలే విమోచన దినోత్సవాలను అధికారికంగా నిర్వహిస్తున్నాయని, తెలంగాణలో మాత్రం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కాంగ్రెస్%-%బీఆర్ఎస్ దానిని దాచిపెడుతున్నాయని ఆరోపించారు. తల్లిని కూడా అమ్ముకునే స్థాయికి దిగజారిన కాంగ్రెస్, బీఆర్ఎస్ నాటకాలను ప్రజలు గుర్తించారు. రాబోయే ఎన్నికల్లో ఈ రెండు పార్టీలను బొందపెట్టాలి. తెలంగాణలో బిజెపి అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా అధికారికంగా నిర్వహిస్తాం అని అన్నారు.

# పాశం బుచ్చి,రాజు యాదవ్‌లకు మాతృయోగం

- **పలువురు సందర్శించి నివాళులు అర్పించారు**



**బోడుప్పల్ (జనంసాక్షి):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ నాయకుల పాశం బుచ్చి,రాజు యాదవ్‌ల తల్లి పాశం శివమ్మ గురు వారం తెల్లవారు జామున స్వర్గస్థులైనారు.ఆమె పార్థివ దేహాన్ని మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి,పీర్జాదిగూడ నగర మాజి మేయర్లు జక్క వెంకట్ రెడ్డి,అమర్ సింగ్ లతో పాటు మాజి కార్పొరేటర్లు,కుటుంబ సభ్యులు,నాయకులు, కాలనీవాసులు సందర్శి ంచి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం పాశం బుచ్చి, రాజు యాదవ్‌లకు ప్రగాఢ సానుభూతి తెలిపి ఆత్మకుశాంతి చేకూరా లని కోరారు.అంత్యక్రియలు మేడిపల్లి వాటికలో నిర్వహించారు.

# ఘట్కేసర్ రైల్వే వంతెనకి ఇరువైపులా బీటీ రోడ్డు నిర్మించాలి

- **జేఏసీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి**



**ఘట్కేసర్ సెప్టెంబర్ 18 (జనంసాక్షి):** ఘట్కేసర్ పట్టణంలో నిర్మిస్తున్న రైల్వే వంతెన కిరువైపులా ఉన్న రోడ్డు ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆర్టీసీ బస్సులు రాకపోకలు సాగించడానికి వీలుగా బీటీ రోడ్డు నిర్మించాలని జేఏసీ నాయకులు హైదరాబాద్ రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ డిఈ అరవింద్ కు బుధవారం వినతి పత్రం అందజేశారు. బీటీ రోడ్డు నిర్మించి వృద్ధులు, వికలాం గులు, మహిళలు, విద్యార్థులు తదితరులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఏ సి సి ఎస్ డైరెక్టర్ జేఏసీ కన్వీనర్ లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, నరేష్ కుమార్ గుప్తా, కమలాకర్, సిరాజ్ పాల్గొని వినతిపత్రాన్ని అందజేశారు.



# మచ్చబొల్లారం స్మశానవాటిక రక్షణకు సంతకాల సేకరణ

**అల్వాల్, సెప్టెంబర్ 18 (జనంసాక్షి):** ఏళ్లుగా కొనసాగుతున్న సమస్యకు పరిష్కారం దొరకకపోవడంతో మచ్చబొల్లారం హిందూ స్మశానవాటిక రక్షణ కోసం స్థానికులు మరోసారి కదిలారు. చెత్తను డంప్ చేస్తూ స్మశానవాటికను ఆక్రమిస్తున్నారని ఆరోపిస్తూ ప్రజలు సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ అంశం పై మున్సిపల్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేశారు. నిరవధిక సమ్మెలు, నిరాహార దీక్షలు కూడా నిర్వహించారు.ఈ నిరసనలకు అన్ని రాజకీయ పార్టీల నేతల మద్దతు లభించినప్పటికీ సమస్య పరిష్కారం కానందున ప్రజలతో కలిసి సంతకాల సేకరణ ద్వారా కొత్త ఉద్యమానికి శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ గ్రహీత నార్ల సురేష్ మాట్లాడుతూ స్మశానవాటిక పవిత్ర స్థలం. అంతక్రియలకు వచ్చే ప్రజలు చెత్త దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ చెత్త పేరుకోవడం ప్రజల మనోభావాలను దెబ్బతీస్తోంది. సంబంధిత అధికారులు వెంటనే జోక్యం చేసుకొని ఈ సమస్యను పరిష్కరించాలి" అని కోరారు. ప్రజల ఆందోళనకు మద్దతుగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గతంలోనే అసెంబ్లీలో ఈ అంశాన్ని లేవనెత్తారని గుర్తుచేశారు. అయినప్పటికీ ఫలితం లేకపోవడ ంతో ఇప్పుడు ప్రజలు మరోసారి ఏకమై స్మశానవాటిక రక్షణ కోసం ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి మధుసూదన్ రెడ్డి, దప్పు రాజు, పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీపై అబండాలు వేస్తే సహించం

- మణికొండ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేరు జితేందర్

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 18 (జనంసాక్షి):** అసోసియేషన్ ముసుగులో రాజకీయాలు చేసే మణికొండ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్‌ను విమర్శించడం మానుకోవాలని మణికొండ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేరు జితేందర్ హెచ్చరించారు. గురువారం ఆయన కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నిర్వహించిన సమావేశం లో మాట్లాడుతూ ఈ నెల 13న వెంకటేశ్వర కాలనీ అసోసియేషన్ సమావేశంలో గొడవకు కాంగ్రెస్ పార్టీ కారణమని రంగు పూయడం మానుకోవాలని హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీపై అభండాలు మోపుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పోలీసు కమిషనర్‌ని కలసి మా నాయకులు కస్తూరి నరేందర్ పై ఆరోపణలు మోపుతున్నారు. బిఆర్ఎస్ నాయకుల చరిత్ర చూసుకుంటే బిఆర్ఎస్ అధ్యక్షుడు ఒకప్పుడు ఆల్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు. ఇప్పటికీ పంచవటి కాలనీ అధ్యక్షుడే. ఆల్ కాలనీ అధ్యక్షుడిగా ఉన్నపుడు కూడా బిఆర్ఎస్ కండువాతో సమావేశాలకు హాజరయ్యేవారని వెంకటేశ్వర కాలనీ అధ్యక్షుడని చెప్పుకునే ఉపేంద్రనాథ్ రెడ్డి బిఆర్ఎస్ అధికార ప్రతినిధి, షేక్ అరీఫ్ సోషల్ మీడియా హెడ్ ప్రతి కాలనీలో ఏదో ఒక పదవిలో బిఆర్ఎస్ నాయకులే ఉన్నారని, మరో "సిటిజన్ కౌన్సిల్" అని. దాంట్లో కూడా వీళ్లే , కాలనీ అసోసియేషన్‌లో వీళ్లే, సిటిజన్ కౌన్సిల్‌లో వీళ్లే, బిఆర్ఎస్ నాయకులుగా కూడా వీళ్లే ఇన్ని సంస్థల్లో వీళ్లు కొనసాగడానికి కారణం ఏమిటని ప్రశ్నించారు. ఇలాంటి పార్టీలకు సంబంధం లేకుండా సమస్యలను పరిష్కరించే ఆల్ కాలనీ అధ్యక్షుడిగా ఉన్న వంశీని కూడా ఈ వ్యవహారంలో లాగడం దారుణమన్నారు. ఒక కాలనీ సభ్యుడిపై నిర్దాక్షిణ్యంగా దాడి చేసే స్థాయికి



దిగజారిన బిఆర్ఎస్ నాయకులు ఇంకోసారి కస్తూరి నరేందర్ పై లేని పోని ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని, కాలనీ వాసులపై ఇంకోసారి ఇలాంటి దాడులకు పాల్పడితే సహించేది లేదని, మణికొండ మున్సిపాలిటీ చరిత్రలో మొదటిసారి కాలనీ వాసులపై దాడి జరిగింది. అది కూడా బిఆర్ఎస్ నాయకుల ఆదేశాల ప్రకారమే జరిగిందని, మీ చరిత్ర మొత్తం ప్రజలకు తెలిసిందేనని, వెంకటేశ్వర కాలనీలో రోడ్లు వేయకుండా అభివృద్ధిని అడ్డుకుంది బీఆర్ఎస్ నాయకులేనని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు కస్తూరి సతీష్ . మాజీ కౌన్సిలర్లు లక్ష్మీ నారాయణ , పురుషోత్తం మాజీ కో ఆప్షన్ సభ్యులు తాజుద్దీన్, సీనియర్ నాయకులు యాలాల నరేష్, ముత్యాల్, మాజీ ఎంపీటీసీ రాజు, శ్రీనివాస్ రెడ్డి, మల్లేష్, పృథ్వీ రాజ్, పార్టీ ప్రధాన కార్యదర్శి అఖిల్, యూత్ కాంగ్రెస్ సభ్యులు కస్తూరి శ్రవణ్, కస్తూరి పవన్, పవన్, కిరణ్ మహిళ, డాక్టర్ ప్రభావతి, సావిత్రి మైనారిటీ నాయకులు అహ్మద్, జలాలుద్దీన్, సాబెర్, మజీద్ పటేల్, అబ్దుల్ రెహమాన్ పాల్గొన్నారు.

# కాకతీయ హైస్కూల్ విద్యార్థినికి ఘన సత్కారం

- భారత్ వికాస్ పరిషత్ అవార్డు దక్కించుకున్న కూకట్పల్లి విద్యార్థిని
- శ్రద్ధతో చదివి ప్రతిభను నిరూపించిన దేదీప్య
- పట్టుదలతో ముందుకు సాగిన దేదీప్యకి ఉత్తమ విద్యార్థి అవార్డు

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 18 (జనంసాక్షి):** ప్రతి సంవత్సరం భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉత్తమ విద్యార్థి పురస్కారం ఈసారి కూకట్పల్లి నియోజకవర్గంలోని దీనబంధు కాలనీలోని కాకతీయ హైస్కూల్ విద్యార్థిని డి. దేదీప్యకి లభించింది. పదవ తరగతి చదువుతున్న దేదీప్య ప్రతిభను, కృషిని గుర్తించి ఈ అవార్డును అందజేయడం పాఠశాల వర్గాల్లో ఆనందాన్ని కలిగించింది. అనంతరం స్కూల్ డైరెక్టర్ తిరుపతి రావు మాట్లాడుతూ – "దేదీప్య శ్రద్ధతో చదివి ఈ స్థాయికి చేరుకోవడం మా పాఠశాలకు గర్వకారణం. ప్రతీ విద్యార్థి ఇలాగే కృషి చేస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నాను. ఇలాంటి అవార్డులు మరెన్నో సాధించాలి" అన్నారు. విద్యార్థిని తల్లి నాగమణి మాట్లాడుతూ నా కుమార్తె దేదీప్య ఉత్తమ విద్యార్థి అవార్డు పొందడం మా కుటుంబానికి ఎంతో గర్వకారణం. ఈ విజయానికి



స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయుల సహకారం ముఖ్య కారణం. వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ తిరుపతిరావు, కే.ఎస్.యెన్.మూర్తి, వైస్ ప్రిన్సిపాల్ పరమేశ్వరి, ఉపాధ్యాయులు విజయలక్ష్మి, మేరీ, ఆనంద్, మద్దిలేటి, సింధూర్ ప్రభానంద్, ఆఫీస్ స్టాఫ్ కవిత, దుర్గభవాని, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## షెడ్యూల్ తెగలు లంబాడా హక్కుల సమస్యలపై భారత రాష్ట్రపతికి వినతి పత్రాన్ని అందిస్తున్న బిక్కునాథ్ నాయక్



**ఘట్కేసర్ సెప్టెంబర్ 18 (జనంసాక్షి):** లంబాడ హక్కులు, షెడ్యూలు తెగల సమస్యలపై పోచారం మున్సిపాలిటీ అన్నోజి గూడకు చెందిన జాతీయ గిరిజన మోర్చ కార్యవర్గ సభ్యులు బిజెపి తమిళనాడు రాష్ట్రం ఇన్చార్జి నానావత్ బిక్కునాథ్ నాయక్ బుధవారం న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మును మర్యాదపూర్వకంగా కలిసి దేశంలో నివసిస్తున్న షెడ్యూల్ తెగల సమస్యలు గిరిజనుల హక్కులు లంబాడాల హక్కుల గురించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో సమాన అవకాశాలు షెడ్యూల్ తెగలు పొందాలని, వారి అభివృద్ధికి వీలు కల్పించడం రాజ్యాంగం కల్పించిన హక్కులు అని లంబాడాలకు, గిరిజనుల హక్కులు రాజ్యాంగ అధికారం సామాజిక న్యాయం ఆ వర్గాల సాధికారిత పట్లా నిబద్ధతపై పూర్తి విశ్వాసం ఉన్నదని అన్నారు. అన్ని అన్నగారిన వర్గాల హక్కులను కాపాడడం కొనసాగిస్తారని మేము విశ్వసిస్తున్నామని పేర్కొన్నారు. తమరి మార్గదర్శకత్వంలో భారత రాజ్యాంగం విలువలు న్యాయం అందరికీ సమానత్వం గౌరవం సంరక్షింపబడి అట్టడుగు వర్గాలు బలోపేతమవుతాయని విశ్వసిస్తున్నామన్నారు.

## పోతాయిపల్లి పాఠశాలలో ఉపాధ్యాయుడు కుమార్‌కి ఘన వీడ్కోలు




**శామీర్ పేట్ (జనంసాక్షి):** తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని పోతాయి పల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా సేవలందించిన కుమార్ ప్రమోషన్‌పై బదిలీ కావడంతో గురువారం ఆయనకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మెడ్చల్ మల్కాజిగిరి జిల్లా రిజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ సభ్యులు భీమిడి జైపాల్ రెడ్డి ,మండల విద్యాధి కారి కమలాకర్ హాజరై ఉపాధ్యాయుడు కుమార్ ని శాలువాలతో సత్కరించినారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యారంగంలో కుమార్ చూపిన నిబద్ధత విద్యార్థులకు,సహచర ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచింది. ఆయనకు వచ్చిన ప్రమోషన్ ఎంతో గౌరవదాయకం పేర్కొన్నారు. కొత్త బాధ్యతల్లో కూడా విజయ వంతంగా ముందుకు సాగాలని కోరుతూ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని అభిమాన ఉపా ధ్యాయుడికి ఘనంగా వీడ్కోలు పలికారు.

## అలియాబాద్‌లోని ఆశ్లేష ఐటీఐలో సర్టిఫికెట్ స్నాతకోత్సవ వేడుకలు



**శామీర్ పేట్ (జనంసాక్షి):** అలియాబాద్ మున్సిపాలిటీ లోని ఆశ్లేష ప్రైవేట్ ఐటీఐ కాలేజ్‌లో గురువారం రోజు 2023-2025 బ్యాచ్ సర్టిఫికేటు స్నాతకోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీరం వేంకట రమణ తెలంగాణ మోడల్ హై స్కూల్ ప్రధానోపా ధ్యాయులు హాజరు అయ్యారు. విద్యార్థులు ఈ సమాజంలో అతిచిన్న వయస్సులో స్థిరపడాలంటే పదవ తరగతి ఉత్తీర్ణులు కాగానే ఐ.టీ.ఐ చదివి మంచి ప్రావీణ్యతగడించి జీవితంలో స్థిరపడవచ్చు నని విద్యార్థు లకు తెలిపారు. శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కరస్పాండెంటు విజయలక్ష్మి మాట్లాడుతూ.. విద్యార్థులు ఇంతటితో చదువు ఆపకుండా స్కిల్స్ నేర్చుకుని పరిశ్రమలలో ప్రావీణ్యత పొంది జీవితాన్ని విజయవంతం చేసు కోవాలని తెలిపారు. విద్యార్థులు తల్లిదండ్రులను అనుసరించుకుంటూ ముందుకు నడవాలని రవి కుమార్ తెలిపారు. దీనికి మంచి ప్రావీణ్యతపొంది ఐటీఐ సెక్టార్లో మరియు వివిధ పరిశ్రమలలో అప్రెంటిస్షిప్ కొరకు ప్రయత్నించి తప్పకుండా సంవత్సరం వృధాకాకుండా వారి వారి విధానాల ప్రకారంగా చేసుకోవాలని హెచ్ ఆర్ కరుణకుమార్ తెలిపారు. చివరిగా ఐటిఐ ప్రిన్సిపాల్ దామోదర్ మాట్లాడుతూ.. ఐటిఐ తో పాటు బ్రిడ్జి కోర్సు వ్రాసి పాలిటెక్నిక్ లో ద్వితీయ సంవత్సరం అడ్మిషన్ పొందవచ్చని తెలిపారు. ఈ సంవత్సరం వృధా కాకుండా మన షామీర్పేట, తుర్కపల్లి పారిశ్రామిక వాడల్లో ఉద్యోగాలు పొందవచ్చని చెప్పారు. ఐటిఐ లోని విద్యార్థులు సర్టిఫికెట్లు పొందారు.

## పదవి విరమణ పొందిన ప్రధానోపాధ్యాయురాలు : గంపా హరి శ్రీ



**శంకర్ పల్లి సెప్టెంబర్ 18 (జనంసాక్షి) :** మండలంలోని మాసాని గూడా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హరి శ్రీ పదవి విరమణ గురువారం పట్టణంలోని వైభవం బంకెట్ హాల్ లో ఉద్యోగ విరమణ సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పంచాయతీరాజ్ మాస పత్రిక ప్రధాన సంపాదకులు జగన్మోహన్ గుప్తా మరియు ఎంఈఓ సయ్యద్ అక్బర్ హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 35 సంవత్సరాల ఉద్యోగ జీవితంలో బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు హరి శ్రీ ఎంతగానో సేవ చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సామల మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, రాఘవేందర్, రాములు,రమా,మండల అధ్యక్షులు బి. మాణిక్యం, బాలరాజ్, నర్సింగ్ రావు, జీవనజ్యోతి, జయసింహారెడ్డి, హుస్సేన్, రఘునందన్ రెడ్డి, మల్లికార్జున్, శ్రీనివాస్ చారి, తదితర ఉపాధ్యాయులు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు మధ్యలో వేసిన పైపులతో కొత్త సమస్యలు

**మల్కాజిగిరి,సెప్టెంబర్18(జనంసాక్షి):** మౌలాలి డివిజన్ సాదుల్లా నగర్ లో రోడ్డుపై వేసిన పైప్ లైన్ ల పై స్థానికులు నిరసన వ్యక్తం చేశారు. ఇండ్ల మధ్యలో రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తూ రోడ్డు మధ్యలో పెద్ద పైపులు వేయడంతో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మురుగు నీరు ఇండ్లలోకి చేరి నిత్యవసర వస్తువు లు తలసిపోవడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల వేసిన పైపులైన్ల వల్ల కొత్త సమస్యలు తలెత్తుతున్నాయని, భూమి లోపల వేయాల్సిన పైపులు పైన వేయడంతో అందులోనుండి వర్షపు నీరు పైపుల ద్వారా ఇళ్లలోకి చేరుతోందని వారు కార్పొరేటర్‌కు, ఏఈ మధురిమకు వివరించారు. ఈ పైపులైన్లు తమకు అవసరం లేదని, వాటిని వెంటనే తొలగించాలని కాలనీవాసులు ఒక మెమోరాండం సమర్పించారు. పైపులైన్లను రెండు రోజుల్లోగా తొలగించకపోతే పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని కాలనీవాసులు హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో కుదుస్, సిద్ధిక్ సహా పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు.